ప్రజాశక్తి

గురువారం 23 మే 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఏపీ చరిత్ర పుస్తకాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

లక్ష్యంతో గమ్యాన్ని అధిరోహించాలి

- ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు
- అభ్యర్థులకు 'ఏపీ చరిత్ర' పుస్తకాల బహూకరణ

ప్రజాశక్తి-చీరాల

గ్రూప్-2 అర్హత సాధించిన అభ్యర్థులు అందరూ లక్ష్యంతో గమ్యాన్ని అధిరోహించాలని, తద్వారా గమ్యస్థానం సులభతరం అవుతుందని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. బుధవారం గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష రాసి మెయిన్స్‌కి అర్హత సాధించిన అభ్యర్థులకు సెయింట్ మార్క్స్ లూథరన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల మరియు వివిధ సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతులలో భారత రాజకీయ వ్యవస్థలో మొదటి భాగమైన భారత రాజ్యాంగాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు తరచుగా చదవాలని సూచించారు. అభ్యర్థులు నోటిఫికేషన్లు ఉన్న పోస్టులకు పోటీ పడడంతో పాటు ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాల భర్తీ గురించి కూడా మాట్లాడాలని, అవసరమైతే పోరాడాలని తెలిపారు. తాము ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఎమ్మెల్సీలుగా ఖాళీగా ఉన్న డీఎస్సీ బ్యాక్ లాగ్ మరియు ఇతర ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతున్నామని చెప్పారు. ఎన్నో వ్యయప్రయాసలతో ఈ తరగతులు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. తరగతులకు హాజరైన అభ్యర్థులకు 'ఆంధ్రప్రదేశ్ చరిత్ర' అనే 500 పేజీల పుస్తకాన్ని ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్, ప్రిన్సిపల్ జి.పుష్ప రాజు, పి.జయశీలరావు, డిబిఆర్‌సి కోఆర్డినేటర్ వి.భగవాన్‌దాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సాగుకు సమాయత్తం.!

- ఖరీఫ్‌లో వరి సాధారణ విస్తీర్ణం 1,03,790 హెక్టార్లుగా అంచనా
- అందుబాటులోకి రాని భూసార పరీక్షలు
- అరకొరగా రాయితీ విత్తనాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. గత కొద్ది రోజులుగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో దుక్కులను సాగుకు సన్నద్ధం చేస్తున్నారు. జిల్లాలోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ఆరుతడుల కింద కంది, పసుపు పంటలను రైతులు సాగు చేస్తారు. ఈ ప్రాంతంలో బోర్లు కూడా అందుబాటులో ఉన్న క్రమంలో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. జూన్ ఒకటి నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుంది. మృగశిరి కార్తెలో వచ్చే పౌర్ణమి నాడు రైతులు ఏరువాక చేపడతారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ఖరీఫ్ సాగు ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు సాధారణ విస్తీర్ణం 1,03,790 హెక్టార్లుగా అంచనా వేశారు. ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటలు అన్నీ కలిపి జిల్లాలో 1,41,916 హెక్టార్ల మేర పంటల సాగు ఉంటుందని భావిస్తున్నారు. గత ఏడాది జిల్లాలో ఖరీఫ్‌లో 1,53,136 హెక్టార్లలో వరి పంట సాగు జరగాల్సి ఉండగా సకాలంలో వర్షాలు పడక, ప్రకృతి అనుకూలించక 1,07,877 హెక్టార్లలో మాత్రమే వరి పంట సాగు జరిగింది. ఈ ఖరీఫ్‌లో అయినా సక్రమంగా వర్షాలు పడి రైతులకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జలవనరుల శాఖ అధికారులు సమావేశం జరిపి కృష్ణా పశ్చిమ డెల్టాలో వరి పంట సాగు కోసం వార్షిక ప్రణాళికను రూపొందించి, ఎన్ని టిఎంసిల నీరు పంటల సాగు కోసం విడుదల చేసే అవకాశం ఉందో నిర్ణయించాల్సి ఉంది. దీంతో పాటు సాగర్ కుడి కాలువ ద్వారా మాగాణి సాగుకు ఎంత మేర సాగునీరు ఇచ్చే అవకాశం ఉందో చెప్పాల్సి ఉంది. నాగార్జున సాగర్ ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడితేనే డ్యామ్ నిండి దిగువకు సాగునీరు విడుదల అయ్యే అవకాశం ఉంది. మరి ఈ సీజన్‌లో పంటల సాగు అవసరాల మేర వర్షాలు కురుస్తాయే లేదో చూడాల్సి ఉంది.

అందుబాటులోకి రాని భూసార పరీక్షలు

రైతులు వ్యవసాయ సీజన్‌ను భూసార పరీక్షలతో ప్రారంభిస్తారు. రైతాంగం పొలం బాట పట్టడానికి ముందు గ్రామాల వారీగా రైతులకు అవసరం అయిన ప్రాంతాల్లో భూసార పరీక్షలు జరపాలి. పంటల సాగుకు, దిగుబడులకు ఇది కీలకం. రైతాంగ ప్రయోజనాలే ధ్యేయంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా భూసార పరీక్షలు జరగాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన టెస్టింగ్ కిట్లు గానీ, కెమికల్స్ గానీ ఆర్‌బికేల్లో ఎక్కడా లేవు. ఈ కారణంగా భూసార పరీక్షలు రైతులకు అందుబాటులోకి రాలేదు. ఎవరైనా రైతులు కోరితే జిల్లా కేంద్రానికి పంపి భూసార పరీక్షలు జరిపిస్తామని వ్యవసాయాధికారులు చెబుతున్న పరిస్థితి ఉంది. గ్రామాల్లో ▶ 2లో

ఓట్ల లెక్కింపును

అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

- ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమంపై రిటర్నింగ్ అధికారులు, ఏ ఆర్ ఓ లకు అవగాహన కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సమర్థతతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలను విస్మరించరాదన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 12 కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్ కోసం మరో రెండు కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో 14 టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఒక రౌండ్ లో 14 పోలింగ్ కేంద్రాలలోని ఓట్లు లెక్కించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు సైతం లోపలికి అనుమతించరాదన్నారు. నాలుగు రోజులు ముందుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వారికి మార్గనిర్దేశం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన విధి నిర్వహణలో పొరపాట్లు జరగకుండా అధికారులు నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా అన్నారు. లెక్కింపు కేంద్రంలో గొడవలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని, కేసులు నమోదు చేస్తామనే విషయాన్ని అభ్యర్థులకు తెలపాలన్నారు. ఈనెల 28వ తేదీన ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. 30వ తేదీన ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణలు ఉంటాయన్నారు. మూడో తేదీన రెండో దశ శిక్షణ ఇవ్వాలన్నారు. నిష్ణాతులైన మాస్టర్ ట్రైనర్ల ద్వారా సిబ్బందికి సమర్ధంగా శిక్షణలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ఈ టి పి బి ఎస్, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు కార్యక్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎన్నికల పరిశీలకులు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన సామగ్రి సమకూర్చుకోవాలని ఆర్ ఓ లను జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఆదేశించారు. ఈసీఐ మార్గదర్శకాలు, నిబంధనలపై పిపిటీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆరోఓలు, ఏఆరోఓలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు

ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్

డాక్టర్ హేమంత్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎమర్జెన్సీ, నాన్ ఎమర్జెన్సీ సేవలను యథాతథంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా పొందవచ్చని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు జిల్లా సమన్వయకర్త డాక్టర్ హేమంత్ పతకమూరి తెలిపారు. ఈ నెల 21 నుంచి ఆరోగ్యశ్రీ పథకం నిలిపివేత అంటూ సోషల్ మీడియా, కొన్ని పత్రికలలో వస్తున్న కథనాలు పూర్తిగా అవాస్తవమన్నారు. ప్రకాశం జిల్లావ్యాప్తంగా ఉన్న 40 ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో బుధవారం దాదాపుగా 1500 అవుట్ పేషెంట్, 200 పైగా ఇన్‌పేషెంట్ అడ్మిషన్స్ ఆరోగ్యశ్రీ పథకంలో జరిగాయన్నారు. ప్రకాశం జిల్లాలో సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయనటానికి ఇదే నిదర్శనమన్నారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యశ్రీకి సంబంధించిన అవాస్తవ ప్రచారాలను, కథనాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ యథాతథంగా ఎమర్జెన్సీ, నాన్ ఎమర్జెన్సీ సేవలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా యథాతథంగా ఉచితంగా పొందవచ్చని సూచించారు.

మాట్లాడుతున్న ఆర్ఐఓ సైమన్ విక్టర్

పకడ్బందీగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

చీఫ్ సూపరింటెండెంట్లకు ఆర్ఐఓ దిశానిర్దేశం

8లో ▲

మార్కాపురంలో పోలీస్ మాక్‌డ్రిల్

ప్రశాంత వాతావరణానికి ప్రజలు సహకరించాలి ● అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: డిఎస్‌పి

ప్రజాశక్తి-మార్కాపురం

ఓట్ల లెక్కింపు తరువాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలకు, గొడవలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది. ప్రశాంత వాతావరణానికి ప్రజలంతా సహకరించాలని ఎఆర్ అడిషనల్ ఎస్పీ ఎం అశోక్‌బాబు, మార్కాపురం డిఎస్‌పి ఎం బాలసుందరరావు విజ్ఞప్తి చేశారు. మార్కాపురం డివిజన్‌లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓట్ల లెక్కింపు తరువాత కూడా ఇదే వాతావరణంలో ప్రజలు జీవనం సాగించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ 'మాబ్ ఆపరేషన్' చేపట్టింది. అందులో భాగంగా స్థానిక గడియారం స్తంభం సెంటరులో బుధవారం సాయంత్రం 'మాక్ డ్రిల్' నిర్వహించింది. గొడవలకు పాల్పడితే పోలీసులు ఎలా స్పందిస్తారో ఆకట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో, లెక్కింపు తరువాత అల్లరి మూకల ఆగడాలను అరికట్టే విధానాన్ని కళ్లకు కట్టినట్టు చూపారు. అల్లరి మూకలు రాళ్లు రువ్వడం, పెట్రోల్‌తో దాడులు చేయడం వంటి సన్నివేశాలు ప్రదర్శించారు. గొడవలను, గొడవకు కారకులైన వారిని అదుపు చేసేందుకు పోలీసులు భాష్పవాయువు ప్రయోగించారు. ఆ తరువాత లాఠీచార్జి చేశారు. వాటర్ ఫోర్సుతో అడ్డుకున్నారు. అయినా ఆగకపోవడంతో కాల్పులు జరిపారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో తరలించారు. ఈ స్కిట్‌ను తిలకించిన ప్రజలు పోలీసు చర్యలను అర్థం చేసుకున్నారు. మొత్తానికి పోలీసులు చేపట్టిన మాక్‌డ్రిల్ ఆసక్తికరంగా సాగింది. ప్రజలను ఆలోచింపజేసింది. గొడవల్లో తలదూర్చితే కలిగే అనర్థాలను కళ్లకు కట్టింది. మాక్‌డ్రిల్‌లో సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, మార్కాపురం పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్, మార్కాపురం రూరల్ ఎస్ఐ ఎం వెంకటేశ్వరనాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లరి మూకలపై లాఠీచార్జి

మాట్లాడుతున్న డిఎస్‌పి బాలసుందరరావు

సాగుకు సమాయత్తం.!

(మొదటిపేజీ తరువాయి)

రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక ఐదో వ్యవసాయ సీజన్ వచ్చింది. కానీ భూసార పరీక్షలు జరగడం లేదు. పంటల సాగులో మరో ముఖ్యమైన అంశం విత్తనం ఎంపిక. ప్రతి ఏటా రైతులు నకిలీ విత్తనాల కారణంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నుంచి మేలైన విత్తనాల సరఫరా లేకపోవడంతో రైతులు ప్రైవేట్‌గా విత్తనాలు కొని మోసపోతున్నారు. నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా కఠిన చర్యలు కూడా ఉండడం లేదు. ఈ సారి జిల్లాలో వరి, ఇతర పంటల సాగుకు నెలన్నర పైగా సమయం ఉంది. ఈ లోపు రైతులు భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల అవసరం ఉంది. ఇందుకోసం రైతులకు జీలుగ, పిల్లిపెసర, జనుము విత్తనాలను రాయితీపై ఇవ్వాలి. జిల్లాకు వెయ్యి క్వింటాళ్ళ చొప్పున జనుము, జీలుగ విత్తనాలు, 800 క్వింటాళ్ళ పిల్లిపెసర విత్తనాలు మాత్రమే వచ్చాయి. రెండు వేల క్వింటాళ్ల వరి విత్తనాలు మాత్రమే అందుబాటులో కొచ్చాయి. ఇవి రైతుల అవసరాలకు ఏమాత్రం సరిపోవు. దీంతో రైతులు అధిక మొత్తం వెచ్చించి విత్తనాలు బయట కొనుగోలు చేయాల్సి వస్తుంది. రైతుల అవసరాలకు సరిపడా విత్తనాలు సరఫరా చేయాల్సి ఉంది. కాగా విత్తనం నుంచి ఉత్పత్తుల విక్రయం వరకు రైతాంగ శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం తెచ్చిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్.బి.కె) నిర్వీర్యమయ్యాయి. ఈ కేంద్రాల ద్వారా తమకు కావాల్సిన సేవలు ఒకే చోట అందుకోవచ్చునని చెప్పడం జరిగింది. ఈ మేరకు జిల్లాలో 25 మండలాలు ఉండగా 410 రైతు భరోసా కేంద్రాలు పెట్టారు. వీటి ద్వారా భూసార పరీక్షలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రైతులకు అందిస్తామన్నారు. ఐదేళ్ల గడిచిపోయాయి. వెనక్కి తిరిగి చూస్తే ఇవన్నీ ప్రచార ఆర్భాటాలు తప్ప ఆచరణలో రైతు భరోసా కేంద్రాలు రైతులకు చేరువయిన దాఖలాలు లేవు. ఈ ఖరీఫ్ సీజన్‌లో అయినా భూసార పరీక్షలను అందుబాటులోకి తెచ్చి, నాణ్యమైన విత్తనాలు, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులోకి తేవాలని రైతాంగం కోరుతోంది.

మాట్లాడుతున్న గ్రంథపాలకుడు

గ్రంథాలయంలో విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం శాఖ గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించారు. గ్రంథపాలకుడు జివి శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించారు. పుస్తకాలు చదివించారు. పుస్తక సమీక్ష చేయించారు. చదరంగం నేర్పించారు. సాధన డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ ఎం శేషుకుమార్‌చే గణితంలో మెలకువలు, ఏకాగ్రత గురించి, న్యూటన్ పెండ్యులం గురించి వివరించారు. విద్యార్థులకు పాటలు పాడటాన్ని నేర్పించారు. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని తమ్మడపల్లి, గురిజేపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. తీగలు నేలమట్టమయ్యాయి. విద్యుత్ ప్రసారం నిలిచిపోయింది. దీంతో విద్యుత్ ఏఈ అల్లూరయ్య ఆదేశాలతో రూరల్ విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ జెట్టిబోయిన చెన్నయ్య ఆధ్వర్యంలో పడిపోయిన స్తంభాలను సరి చేశారు. విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేశారు. విద్యుత్ ప్రసారం చేశారు. దీంతో రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ ప్రసారం లేకపంటే మంచినీటి సమస్య ఉత్పన్నమయ్యేదన్నారు. సకాలంలో విద్యుత్ సరఫరా చేయడంతో మంచినీటి ఇబ్బంది తొలిగిందని చెప్పారు.

కరీముల్లా ఖాన్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కరీముల్లా ఖాన్ (ఫైల్)

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రకాశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్న పిఎం కరీముల్లా ఖాన్ మృతికి ఆ సంఘం నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన బుధవారం తెల్లవారుజామున వారి స్వగృహంలో ఆకస్మికంగా మృతిచెందారు. రంగు తోటలో వారి గృహంలో ఉంచిన ఆయన భౌతికకాయాన్ని రాష్ట్ర, జిల్లా సంఘానికి సంబంధించిన నాయకులు సందర్శించి ఘనంగా నివాళి అర్పించారు. ప్రకాశం జిల్లా సంఘం గౌరవాధ్యక్షులు వి పున్నయ్య, రాష్ట్ర సంఘ సెక్రటరీ కె రామారావు, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కంచర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షులు హనుమంతరావు, సుభాని, సంయుక్త కార్యదర్శులు శ్యామలరావు, మాలకొండయ్య, సలహాదారు మారెళ్ల వెంకటరావు, ఈసీ మెంబర్లు శ్రీరామ్మూర్తి, ప్రభాకర్‌రావు, శరత్ బాబు, సంఘం ప్రెసిడెంట్ బి అంకిరెడ్డి, సభ్యులు, శేషయ్య వెంకటేశ్వర్లు, రజాక్ మాట్లాడారు. కరీముల్లా ఖాన్ జిల్లా సంఘానికి గతంలో వైస్ ప్రెసిడెంట్‌గా, కోశాధికారిగా పనిచేసి సంఘ సభ్యులందరి మన్ననలు పొందారని వారు కొనియాడారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రానున్న విద్యా సంవత్సరంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించాలని ఎంఈవోలు ఆంజనేయులు, మల్లు నాయక్ ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు బుధవారం మండల స్థాయిలో గ్రామాలను రెండు క్లస్టర్లుగా విభజించి సహిత విద్యా రిసోర్స్ పర్సన్‌ల ద్వారా సర్వే నిర్వహించారు. సర్వే జరుగుచున్న ఇందిరమ్మ కాలనీ, వేగినాటి కోటయ్య నగర్ ప్రాంతాలను ఎంఈఓ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే 40 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ టీచర్లు చెన్నకేశవులు, సురేష్ పాల్గొన్నారు.

పొగాకు ధర రూ.322

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి బుధవారం నేలటూరు గ్రామ రైతులు 1,314 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 951 బేళ్ల కొనుగోళ్ల జరిగాయి. కిలో అత్యధిక ధర రూ.322 పలుకగా అత్యల్ప ధర రూ.205 పలికింది. సరాసరి కిలో ధర రూ.273.82 పలికింది. వేలాన్ని వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ నిర్వహించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, NANDYAL
ORIGINAL SUIT NO.166/2023

Pothireddy Rama mohan Reddy. ...Plaintiff
-Versus-
1. Katikela Aruna Kumari
2. Vinukonda Krupavaram. ...Defendants

SUIT SUMMONS TO 1st DEFENDANT

1st DEFENDANT:
Katikela Aruna Kumari,
W/o. Krupavaram, D/o. Charles, H.No.1/205/3,
Indo Factory, Markapuram, Ongole District

Take notice that the plaintiff has filed the above suit against you and another for specific performance of agreement of sale, and the said case posted on 18-7-2024 for making your appearance. In case of default in appearing on 18-7-2024 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 18-7-2024

M. Siva Sankara Reddy,
K. Gouri Sankar,
Advocates,
Nandyal

స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన

వేసవి శిక్షణ శిబిరంలో చిన్నారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌లో గ్రామర్, ఇంగ్లీష్ కథలు చెప్పారు. కవి, ఉపాధ్యాయులు జాలాది మోహన్ స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కల్పించారు. సిహెచ్ సుధాకర్‌రావు పిల్లలతో పుస్తక పఠనం చేయించి.. తెలుగు కథలు చదివించారు. మంచికంటి వెంకటేశ్వర్‌రెడ్డి పిల్లలతో పుస్తకాలు చదివించి, చదివిన పుస్తకం పైన సమీక్ష చేయించారు. కార్యక్రమంలో శ్రీ షిర్డీ సాయి రాం, ఉపాధ్యాయులు దాసరి లక్ష్మీప్రసాద్, టి రవీంద్ర, శిరీష వివిధ అంశాల పై పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది సంపూర్ణమ్మ, డి సందీప్, పి ఇమ్మానుయేలు, ఎస్ అనిల్‌బాబు, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు
మహారాజ శ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఎస్.ఓ.పి. నం 6/2024

మధ్య:
యల్లాప్రగడ విద్యాసాగర్ ...పిటిషనర్
1. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భట్టిప్రోలు.
Rep by its బ్రాంచి మేనేజరు
2. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం
– Rep by its బ్రాంచి మేనేజరు ...రెస్పాండెంట్లు

ఈ నెంబరు పిటీషనులో ఇండియన్ సక్సెషన్ చట్టము ప్రకారం పిటిషనరుకు రెస్పాండెంట్ల బ్యాంకులలో చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి గ్రామ కాపురస్తులు యల్లాప్రగడ వెంకట సత్యనారాయణమూర్తి గారి కుమారుడు లేటు యల్లాప్రగడ రమేష్ బాబు గారికి ఉన్న డిపాజిట్ల మొత్తములను పిటిషనర్ పొందుటకు పై నెంబరున సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించకోరుచూ పిటిషను దాఖలు చేసినారు. సదరు పిటిషనుపై ఎవ్వరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్నచో ది. 24-6-2024 వ తేది ఉ: 10:30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తమ అభ్యంతరాలు వాటి తాలుకు ఆధారాలతో సహ తెలుపుకొనవలసినది. లేనిచో శ్రీకోర్టు వారు అభ్యంతరదారులు లేరని గుర్తించి ఈ పిటిషనులో తగు ఉత్తర్వులు జారి చేయుదురని ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియ చేయుటమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది : 24-6-2024
రేపల్లె 21-5-2024

Y. గోపిరాజు
P. రాజీవ్ సాయి
పిటిషనరు తరపున న్యాయవాదులు
Cell: 8886444948

దేవదాయ ధర్మదాయ శాఖ : ఆంధ్రప్రదేశ్
శ్రీ భైరవేశ్వరస్వామి వారి దేవస్థానము
భైరవకోన, అంబవరం కొత్తపల్లి (గ్రా), సి.యస్.పురం (మం), ప్రకాశం జిల్లా.
సీల్డు టెండరు కం – బహిరంగ వేలంపాటల వివరములు (మూడవ సారి)

శ్రీ భైరవేశ్వరస్వామి వారి దేవస్థానములో ఈ క్రింద పేర్కొనబడిన 1 నుండి 10 వరకు గల ఐటములకు తేది: 01.06.2024 నుండి తేది. 31-05-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు లీజు హక్కులకు సీల్డు టెండరు కం – బహిరంగ వేలంపాటలు తేది: 29.05.2024 బుధవారం ఉదయం గం. 10-00 లకు సదరు దేవస్థానము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వాహణాధికారి వారిచే నిర్వహించబడును. 1వ ఐటమ్ నుండి 5 ఐటమ్ వరకు రూ. 50,000/- చొప్పున, 6వ ఐటమ్ నుండి 10వ ఐటమ్ వరకు రూ. 25,000 చొప్పున ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. సీల్డు టెండరులో పాల్గొను వారు తేదీ: 29.05.2024 బుధవారం ఉదయం గం. 10-00 గం.ల లోపల దేవస్థానము వద్దకు వచ్చి రూ. 500/- చెల్లించి టెండరు షెడ్యూల్ ఫామ్స్ పొందగలరు.

ఐటమ్ వివరములు

1. వాహన పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు 2. కొబ్బరికాయలు, పూజ ద్రవ్యములు, పండ్లు, పూలు మరియు రవికలు చీరలు అమ్ముకొను హక్కు 3. మిఠాయిలు అమ్ముకొను హక్కు 4. ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముకొను హక్కు 5. కూల్ డ్రింక్స్ మరియు ఐస్ క్రీమ్స్ అమ్ముకొను హక్కు 6. ఫలహారశాల నడుపుకొను హక్కు 7. క్యాసెట్లు, సి.డి.లు అమ్ముకొను హక్కు 8. అమ్మవారికి సమర్పించుకొను చీరలు మరియు రవికలు ప్రోగుచేసుకొను హక్కు 9. కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొను హక్కు 10. తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు.

భైరవకోన
22.05.2024

కార్యనిర్వహణాధికారి
సెల్: 9912500238

మినీ లారీని ఢీకొన్న వ్యాను..

- మహిళ మృతి
- ఇద్దరికి గాయాలు

బోల్తా కొట్టిన మినీ లారీ

ప్రజాశక్తి- కనిగిరి

మినీ లారీ, వ్యాను ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. మరో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కనిగిరి పట్టణంలోని డిగ్రీ కాలేజీ వద్ద బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని మాచవరం గ్రామానికి చెందిన ఉప్పు రమాదేవి (45). సుశీల, జయలక్ష్మి మరి కొందరు కూలీలు కలిసి ఇంటి స్లాబ్ పనుల నిమ్మిత్తం సామగ్రి తీసుకొని లారీలో వస్తున్నారు. అదే సమయంలో కనిగిరి నుంచి పామూరు వైపు వెళ్తురన్న వ్యాన్ ఢీకొంది. దీంతో వెనుక చక్రాలు ఊడి పోవడంతో లారీ బోల్తాకొట్టింది. దీంతో ఉప్పు రమాదేవి. సుశీల, జయలక్ష్మి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కనిగిరి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. ఉప్పు రమాదేవి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు హాస్టిటల్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే పొదిలి వద్ద మృతిచెందిందతి. మృతురాలికి భర్త, ఇద్దరు ఆడపిల్లలు,. ముగ్గురు మగపిల్లలు ఉన్నారు. కనిగిరి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న లారీ, బొలెరో

ఇద్దరికి గాయాలు

ప్రమాదంలో దెబ్బతిన్న వాహనాలు

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

లారీ, బొలెరో ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని నికరంపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. ఓ లారి ఇనుము లోడ్‌తో గుంటూరు వైపు వెళ్తుంది. అదే సమయంలో అనంతపురం నుంచి అమరావతికి వెళ్తున్న బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. లారీ డ్రైవర్, బొలెరో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలిలించారు. రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

జార్ఖండ్‌లో దారితప్పిన ..

ఇసుకదర్శిని మహిళ

సిఐ చొరవతో సమస్యకు పరిష్కారం

మల్లేశ్వరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పుణ్యక్షేత్రాల సందర్శన కోసం గ్రామస్తులతో కలిసి కాశి బయలు దేరిన ఓ మహిళ తాను ఎక్కాల్సిన బస్సు ఎక్కకుండా వేరే బస్సు ఎక్కి దారి తప్పింది. దీంతో ఏమి చేయాలో అర్థంకాక విలపిస్తుండగా గమనించిన ఇతర రాష్ట్రానికి చెందిన ప్రయాణికులు గూగుల్ యాప్ ద్వారా ఆమె చిరునామా కనిపెట్టారు. మార్టూరు అర్బన్ సిఐకి సమాచారం అందించారు. స్పందించిన సిఐ అరగంటలోనే ఆమెతో కలిసి వెళ్లిన బస్సు వద్దకు చేర్పించారు. ఈ ఘటన ఘటన జార్ఖండ్ రాష్ట్రం రాంచిలో బుధవారం చోటు చేసుకుంది. సిఐ రాజశేఖర్ రెడ్డి కథనం ప్రకారం... మార్టూరు సమీపంలోని ఇసుక దర్శి గ్రామానికి చెందిన మారెళ్ళ మల్లేశ్వరి ఈనెల 18న తన గ్రామానికి చెందిన 40 మంది తో కలిసి నక్షత్రాల సందర్శన కాశీకి బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న బస్సు బుధవారం రాంచికి చేరుకుంది. మార్గమధ్యలో కాలకత్యాలు తీర్చుకోవడానికి డ్రైవర్ బస్సును ఆపాడు. ఈ క్రమంలో బస్సు దిగిన మల్లేశ్వరి తాను ఎక్కాల్సిన బస్సు ఎక్కకుండా వేరే బస్సు ఎక్కి కొద్ది దూరం వెళ్లి. ఆ బస్సులో తమ గ్రామానికి చెందిన ప్రయాణికులు లేకపోవడంతో మల్లీశ్వరి ఆందోళనకు గురైంది. బస్సు ఆపి అక్కడ దిగింది. తాను వచ్చిన బస్సులోని వారి ఫోన్ నెంబర్లు అందుబాటులో లేక పోవడంతో ఏం చేయాలో దిక్కుతోచక విలపించింది. దీంతో ఆమె గుర్తించిన ఇతర రాష్ట్ర ప్రయాణికులు గూగుల్ ద్వారా మార్టూరు పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన సిఐ రాజశేఖర్ రెడ్డి ఇసుక దర్శి మహిళా పోలీస్ నిర్మల సహకారంతో బస్సులో వెళ్లిన ప్రయాణికుల సెల్ నెంబర్లు తీసుకున్నారు. వారితో ఫోన్‌లో మాట్లాడి దారి తప్పిన మహిళ వారి వద్ద చేరుకునేలా చర్యలు తీసుకున్నారు. దారి తప్పిన మహిళను తోటి ప్రయాణి కుల వద్దకు చేర్చేందుకు కృషి చేసిన సిఐకి పలువురు అభినందనలు తెలిపారు.

వివాహ వేడుకల్లో విషాదం

గుండెపోటుతో పెళ్లి కుమారుడి తండ్రి మృతి

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయకుమార్

ప్రజాశక్తి-నాగులప్పలపాడు

మండల పరిధిలోని చదలవాడ ఎస్‌సి కాలనీకి చెందిన అంబడి నాగేశ్వరరావు కుమారుడు మధు వివాహ వేడుకలు బుధవారం నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా వివాహ వేడుకలకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేశారు. పెళ్లి మరో రెండు గంటల్లో జరగనున్న నేపథ్యంలో వంట పనులు పర్యవేక్షిస్తున్న పెండ్లి కుమారుడు మధు తండ్రి నాగేశ్వరరావు గుండెపోటుతో చనిపోయాడు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ నాగేశ్వరావు మతదేహన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగేశ్వరావు మతదేహన్ని ఒంగోలు తరలించి వివాహం జరిపించారు. అదేవిధంగా కనపర్తి గ్రామానికి టిడిపి నాయకుడు కుక్కల వెంకటనారాయణ రెడ్డి అనారోగ్యంతో మతి చెందాడు. ఆయన మతదేహన్ని విజయకుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపిపి వీరయ్య చౌదరి,టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ ,కాకర్ల లక్ష్మి వరప్రసాదు, అడకా స్వాములు చాట్ల నారాయణ, అయ్యపురెడ్డి, ఏసురత్నం, ఏడుకొండలురెడ్డి, బ్రహ్మయ్య,నాగార్జున రెడ్డి,గుమ్మావేణు, దేవరపల్లి సరేష్, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానిక కోర్టు కూడలి వద్ద ఉన్న రాయల్ లాడ్జిలో బుధవారం వెలుగు చూసింది. అందిన వివరాల ప్రకారం... నాయుడుపేట మండలం, తుమ్మూరు గ్రామానికి చెందిన ఎం.భాను సేందిల్ సాయి (28) అనే యువకుడు ఈనెల 19న లాడ్జిలోని ఓ గదిని అద్దెకు తీసున్నాడు. అద్దెడబ్బులు అడిగేందుకు లాడ్జిలో పనిచేస్తున్న బాయ్ అతని రూం వద్దకు వెళ్లాడు. రూం లోపల గడియ పెట్టి ఉంది. లోపల నుంచి వాసన వస్తుంది. దీంతోబాయ్ లాడ్జి యజమానికి విషయం తెలిపారు. లాడ్జి నిర్వహకులు ఈవిషయం గురించి పట్టణ పోలీసులకు సమాచారం అందిచారు. పట్టణ షేక్ అబ్దుల్ రెహమాన్ లాడ్జి వద్దకు వచ్చి తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లి చూశాడు. భాను సేందిల్ సాయి విగత జీవిగా పడి ఉన్నాడు. మృతుడి వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా. మతుడిగి గుర్తించాడు. కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలిపి తాగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రహమాన్ తెలిపారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం రాత్రి స్వామివారిని హనుమంత వాహనంపై శ్రీ రామావతరం అలంకరణతో పుర వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పూజారి దీవి శ్రీధర్ బాబు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పెంటాల జ్యోతి శ్రీనివాసరావు, ఇఒ మినిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది వేణు, సుబ్బారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు టీకాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

జీవాలు, పశువులలో వచ్చే చిటుక, గొంతువాపు వ్యాధులకు ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎ. రమేష్ బాబు, జిల్లా పశుగణాభివద్ధి సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ షేక్ కాలేషా తెలిపారు. మండల పరిధిలోని ఘడియాపూడి , మద్దిపాడు గ్రామాలలో పశువులు, జీవాలకు బుధవారం టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈనెల 22 నుంచి వచ్చే నెల 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మొత్తం 250 గొర్రెలకు వ్యాక్సిన్ వేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ సుగణ్యరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక పోలూరు రోడ్డులోని పోలేరమ్మ తల్లి ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ప్రహరీ దూకి గర్భగుడి తాళాలు పగులగొట్టారు. అమ్మవారి విగ్రహానికి అలంకరించిన బంగారు ముక్కు పుడకలు, బంగారు బొట్టు బిళ్ళ, వెండి చేతులు, వెండి పాదాలు, వెండి వడ్రాణం, వెండి గిన్నె, వెండి గెంట పళ్లెం, ఇతర వస్తువులను అహరించారు. ఆలయాన్ని శుభ్రపరిచి ముగ్గులు వేసేందుకు కరి చంద్రమ్మ అనే మహిళ గురువారం ఉయాన్నే గుడి వద్దకు వెళ్లింది. అయితే గర్భగుడి తలుపులు పగులగొట్టి ఉంది. అమ్మవారి విగ్రహాగంపై ఉన్న వెండి, బంగారపు వస్తువులు కనిపించలేదు. దీంతో ఈ విషయం గురించి ఆలయ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లింది. ఆలయ కమిటీ సభ్యులు కరి అయ్యవారు, నాయన వీరయ్య, బండ్ల నాగేశ్వరరావు, హరి గోపాల్ ఘటనా స్థలానిన పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.1.20 లక్షల విలువైన వెండి వస్తువులు, రూ.లక్ష విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

యువకుడు మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

బైకును బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని పెదారికట్ల -చిన్నారికట్ల మధ్య 565 జాతీయ రహదారి బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెదరికట్ల గ్రామానికి చెందిన రాచకుంట వెంకటేశ్వర్లు(32) మృతిచెందాడు. మృతుడు బైకుపై చిన్నారి కట్ల వెళ్లి పనులు చూసుకొని స్వగ్రామానికి వెళు తున్నాడు. అదే సమయంలో పొదిలి నుంచి కనిగిరి వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొంది. దీంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మతి చెందాడు. ఎస్ఐ మాధవరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

వాహనాల తనిఖీ

పజాశక్తి-పామూరు

పామూరు పట్టణంలోని ఎన్‌జిఒకాలనీ, ఇరువురు రోడ్, అబ్దుల్ కలాం సెంటర్‌లో సిఐ శ్రీరాం నాయక్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ జూన్ నాలుగు వరకూ ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. అప్పటి వరకూ ఒకే చోట నలుగురు గుమ్మి కూడినా, లైసెన్ లేకుండా వాహనం నడిపినా, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాటిళ్లల్లో పెట్రోలు పోసే సంబంధించి పెట్రోల్ బంకుల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ సైదుబాబు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి కె.అగ్రహారం, చతుకుపాడు, నెన్నూరుపాడు, గుర్రపడియ, మూగచింతల గ్రామాలకు చెందిన రైతులు 1,077 పొగకు బేళ్లను బుధవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 1018 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 59 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.320, అత్యల్ప ధర కిలో రూ.205, సరాసరి ధర కిలో రూ.269.43 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-పిసిపల్లి

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూపును ప్రారంభి స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.సుజాత తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులను ఈనెల 22 నుంచి 27 తమ దరఖాస్తులను అందజేయాలని ఆమె కోరింది. పూర్తి వివరాలకు 7702076045, 88863 92717 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

వేటూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నిర్వాహకులు

సినీ సాహిత్య సిరి 'వేటూరి'

ప్రజాశక్తి - బాపట్ల

ప్రకృతికి జీవితానికి ముడిపడిన బంధాన్ని తమ సాహిత్యం ద్వారా వేటూరి సుందర రామమూర్తి పాటల రూపంలో మనసుకు హత్తుకునేలా రచించారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. సినీ గేయ రచయిత వేటూరి సుందర రామ్మూర్తి 14వ వర్ధంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో వేటూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. దాదాపు 18వందల చిత్రాలకు 5వేలకుపైగా పాటలు వేటూరి రచించారని అన్నారు. మల్లి మాల్యాద్రిరావు మాట్లాడుతూ 'ఓ సీత కథ' చలన చిత్రం ద్వారా సినీ ప్రవేశం చేసిన వేటూరి 8నంది అవార్డులు, ఒక జాతీయ పురస్కారం అందుకున్నారని అన్నారు. ఆదం షఫీ మాట్లాడుతూ 'రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే', 'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు', 'శంకరా నాద శరీరాపరా', 'ఈ దుర్యోధన దుశ్శాసన దుర్వినీతి లోకంలో' వంటి అద్భుత అభ్యుదయ గీతాలతో పాటు 'ఆరేసుకోబోయి పారేసు కున్నాను', 'అబ్బనీ తీయ్యని దెబ్బ' వంటి శృంగార గీతాలను వేటూరి రచించారని అన్నారు. ముప్పం మస్తాన్‌రెడ్డి, కీర్తి వెంకయ్య, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డపల్లి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

చావలి సునీల్‌ను సత్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఆర్‌టిఐ కమిషనర్ సునీల్‌కు సత్కారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చావలి సునీల్‌ను స్థానిక ఎంఆర్‌పిఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు జిల్లా కాజలో ఉన్న కమిషనర్ కార్యాలయంలో సునీల్‌ను దృశ్శాలువాతో సత్కరించారు. మాజీ త్రో బాల్ ఇండియా టీం కెప్టెన్, రియల్ స్టార్ అవార్డు గ్రహీత సునీల్‌ను ప్రభుత్వం ఆర్‌టిఐ కమిషనర్‌గా నియమించడం పట్ల ఎంఆర్‌పిఎస్ నాయకులు నన్నేపాముల నాగేశ్వరరావు, కళాకరరావు, పాలిపోగు యేసు, పేరం ఆదివిష్ణు, కంభంపాటి వెంకటేష్ అభినందించారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసిన రోటరీ ప్రతినిధులు

వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు గ్రామంలోని ఆశ్రయ వృద్ధాశ్రమంలో నాగభైరు వంశీ కృష్ణ, గాయత్రి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిరాశ్రయులకు సేవ చేయాలనే సంకల్పంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆశ్రమం లోని వృద్ధులందరికీ క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు చేతులు మీదుగా దుస్తులు, దుప్పట్లు, చీరలు, పండ్లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు భవనం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సహాయ సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు భవనం రాజగోపాల రెడ్డి, కారుమురి సుబ్బారెడ్డి, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.

దిగుబడి తగ్గిన మామిడి

◆ నష్టాలు ఊబిలో మామిడి రైతులు ◆ మార్కెట్లో ధరలు మండిస్తున్న మామిడి ◆ దిగుబడి లేక రైతుల నిరాశ

ప్రజాశక్తి - అద్దంకి

కాపు తక్కువగా ఉన్న మామిడి చెట్టు

మండలంలో పదుల సంఖ్యలో మామిడి తోటలు ఉన్నాయి. రైతులు ఉత్సాహంగా మామిడి సాగు చేశారు. అయితే ఈ ఏడాది మామిడి తోటల్లో పూత దశ నుండి అనేక చీడపీడలు ఏర్పడడంతో మామిడి కాపు తగ్గిపోయిందని మామిడి రైతు చాగంటి గణపతి తెలిపారు. ఈ ఏడాది మామిడి కాయల దిగుబడి తక్కువగా ఉండడంతో ధరలు అధికం అయ్యాయి. ప్రస్తుతం ధరలు చూసిన ప్రజలు పెద్దగా మామిడి జోలికి వెళ్లడంలేదు. నియోజకవర్గంలోని వెంపరాల, మైలవరం, కొత్తూరు, తదితర గ్రామాల్లో 500 ఎకరాలకుపైగా రైతులు మామిడి సాగు చేశారు. ఈ ఏడాది అనూహ్యంగా ఎండలు పెరిగాయి. దీనికితోడు వర్షాభావ పరిస్థితులతో మామిడి తోటల్లో దిగుబడి తగ్గిందని రైతులు చెబుతున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పట్టణానికి మామిడి కాయల దిగుబడి తక్కువగానే ఉంది. గతంలో ఉలవపాడు, సింగరాయకొండ, టంగుటూరు, కందుకూరు ప్రాంతాల నుండి పండ్ల వ్యాపారులు దిగుమతి చేసుకొని వ్యాపారాలు చేస్తుండేవారు. ఈ ఏడాది దిగుబడి తగ్గడంతో ధరలు అధికం కావడంతో మామిడి కాయల దిగుమతి తక్కువగానే చేసుకున్నారు. మామిడి తోటల్లో పూత రాలిపోయి దిగుబడి శాతం తగ్గిందని రైతులు అంటున్నారు. అద్దంకి ప్రాంతానికి విజయవాడ, నూజివీడు ప్రాంతాల నుండి మామిడి కాయల వ్యాపార స్తులు దిగుమతి చేసుకుంటారు.

మామిడి రైతులకు నష్టమే

అద్దంకి పరిసర ప్రాంతాల్లో మామిడి రైతులు నష్టాలు చవిచూసే పరిస్థితి ఏర్పడిందని మామిడి రైతు మోటుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. తాను 18ఎకరాల్లో మామిడి సాగు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది అత్యధిక దిగు బడి వస్తుందని ఆశించినప్పటికీ చీడ, పీడల వలన దిగుబడి తగ్గిందన్నారు. పెట్టుబడి మాత్రం అధికంగానే పెట్టాల్సి వచ్చిందని తెలిపారు.

మార్కెట్లో పెరిగిన మామిడి ధర

పంట తగ్గడంతో మార్కెట్లో ధరలు పెంచేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మామిడి కాయ ప్రియులు వేసవిలో ఎక్కువగా తినగలిగే మామిడి కాయల ధరలను చూసి కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందని పండ్ల వ్యాపారులు చెబుతున్నారు.

పండిన కాయలూ రుచి తగ్గాయి

వర్షాభావ పరిస్థితుల కారణంగా చెట్లకు అవసరమైన పోషకాలు అందక పోవడంతో వచ్చిన కొద్దిపాటి దిగుబడి కూడా రుచికరంగా లేవని ప్రజలు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిశాయి. దీనికితోడు చీడ, పీడలు అధికమయ్యాయి. దీంతో కొద్దిపాటి కాయలు కూడా రుచికరంగా లేవని రైతులు చెబుతున్నారు. మార్కెట్లో కొనుగోలు దారులను ఆకర్షించేందుకు కార్బైడ్ ఉపయోగించడంతో అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుంది.

ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజాశక్తి - వేటపాలెం

నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

భావిత తరాలకు ఆదర్శనేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యని సిపిఎం కార్యదర్శి నలతోటి బాబూరావు అన్నారు. మండలంలోని సమైక్య నగర్‌లో సిపిఎం నాయకులు మచ్చ అయ్యప్పరెడ్డి ఇంటి వద్ద సుందరయ్య 39వ వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. బాబూరావు మాట్లాడుతూ నేడు దేశంలో ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, రాజ్యాంగం పైన జరుగుతున్న దాడులకు నిరసన గా సుందరయ్య స్ఫూర్తితో పోరాడా లని కోరారు. మత ప్రాతిపదికన ప్రజలపైన బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీలపైన దాడులు, అరెస్టులకు పాల్పడుతుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాటాల్లో ప్రజలు కలిసి రావాలని కోరారు. ప్రజానాట్య మండలి కార్యకర్తలు పాటల రూపంలో సుందరయ్యకు నివాళి అర్పించారు. సిపిఎం నాయకులు మచ్చ అయ్య ప్పరెడ్డి, వి భగవాన్‌దాస్, నారాయణమ్మ, కె సీమోను పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లల కోసం స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - అద్దంకి

పిల్లల వివరాలు నమోదు చేస్తున్న ఎంఇఒ

ఈ నెల 1నుండి జూన్ 9 వరకు 0 నుండి 18ఏళ్లలోపు ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులను గుర్తించి పాఠశాలల్లో చేర్పేవిధంగా ప్రభుత్వం స్పెషల్ ఎన్రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు డి గంగాధరరావు, బి సుధాకరరావు తెలిపారు. సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఆదేశాల మేరకు ప్రతి రోజూ మండలంలో ఇంటింటి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. వినికిడి, దృష్టి లోపం, బుద్ధి మాంద్యం, ఆటిజం, శారీరక అంగ వైకల్యం వంటి 21రకాల ప్రత్యేక అవసరాలుగల పిల్లల వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 25మందిని క్రొత్తగా గుర్తించినట్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి బడి ఈడుగల ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులను గుర్తించే ప్రక్రియలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వైద్య, ఆరోగ్య కార్యకర్తలు సహకరించాలని కోరారు. 98499 60723, 9100996459 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అధికారులపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - బాపట్ల

సిఐ శ్రీహరికి ఫిర్యాదు చేస్తున్న బిఎస్పి నాయకులు

మండలంలోని కప్పలవారిపాలెం వద్ద నల్లమడ వాగు ఎడమవైపు కట్టను తవ్వి అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ పట్టించుకోని డ్రైనేజీ అధికారులపై చర్యలు తీసుకోవాలని బిఎస్పి నాయకులు గ్రామీణ సిఐ శ్రీహరికి బుధవారం ఫిర్యాదు చేశారు. అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని బిఎస్పి నాయకులు కాగిత కోటేశ్వరరావు, గుదే రాజారావు కోరారు. కాగిత కోటేశ్వరరావు మాట్లాడు తూ సుమారుగా 2వందల ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్నప్పటికీ డ్రైనేజీ అధికారులకు తెలిసి కూడా పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రధానంగా డ్రైనేజీ ఎఈ భరద్వాజకు తెలిసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇసుక అక్రమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎఈ భరద్వాజపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చట్టంపై అవగాహన కల్పిస్తున్న సిఐ సోమశేఖర్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి - చీరాల

ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని 2వ పట్టణ సిఐ సోమశేఖర్ హెచ్చరించారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు డిఎస్పీ బేతపూడి ప్రసాద్ ఉత్తర్వులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల్లో భాగంగా పట్టణంలోని శృంగార పేటలో బుధవారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. శృంగారపేట పరిసరాల్లో ప్రతి ఇంటిని సోదా చేశారు. ఇంటి ఆవరణలో పెట్రోల్, డిజిల్, కర్రలు, రాళ్ళు వంటివి ఏమైనా ఉన్నాయా అనే అంశంపై తనిఖీలు చేశారు. రౌడీ షీటర్లకు వారి ఇంటి వద్దనే కౌన్సిలింగ్ ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ముందు, తర్వాత ఎటువంటి ఘర్షణలు, వివాదాలకు వెళ్లవద్దని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారం తమకు తెలియజేయాలని కోరారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోని వాహనాలు తనిఖీ చేశారు. పోలీసు ఉత్తర్వులను అతిక్రమిస్తే కేసులు నమోదు చేయడమే కాకుండా రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతి రమేష్‌బాబు

వివక్షతో చేసిన బదిలీలు ఆపాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఎన్నికల సందర్భంగా జరిగిన సంఘటన పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారులపై వివక్షా పూరితంగా వ్యవహరిస్తూ, వారిని మాత్రమే సస్పెండ్ చేయడం, బదిలీ చేయడం జరుగుతోందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు ఆరోపించారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓసీ అధికారులను సమర్థిస్తున్నట్లుగా వారిని వెనకేసుకొస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి నివేదికలు పంపడం, సీఈసీ దాన్ని అమలు చేస్తూ విధుల నుండి తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. పేదల కలెక్టర్‌గా, ప్రజా సమస్యలను తీరుస్తున్న కలెక్టర్‌గా పేరు పొందిన పల్నాడు కలెక్టర్ శివశంకర్ ఏ తప్పూ చేయకపోయినా కేవలం ఎస్సీ అనే భావనతో విధులకు దూరం చేయడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. దీనిని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనిచో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చెన్నుపల్లి నాగేశ్వరరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, కొమ్మాలపాటి బుజ్జిబాబు, మంచు హనుమంతరావు, కొప్పోలు విశ్వతేజ పాల్గొన్నారు.

24న దేవాలయ భూముల కౌలు వేలం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని కావూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన మాగాణి, మెట్ట భూములను పండించు కొనుటకు శుక్రవారం బహిరంగ కౌలు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంవిఎస్ వర్మ బుధవారం తెలిపారు. 48 ఎకరాల భూమికి కౌలు వేలంలో పాల్గొనే రైతులు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ప్రజాశక్తి 5
గురువారం 23 మే 2024

కూలీలకు కనీస వసతులు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. టంగుటూరు మండలం బాపూజీ కాలనీ, రాయవారిపాలెం చెరువు తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం బృందం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని తమకు మజ్జిగ, మంచినీళ్ళు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కూలీలు కోరారు. పనిప్రదేశంలో కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం రోజూ వారీ వేతనం రూ.300 ప్రకటించగా తమకు రూ.220 మాత్రమే గిట్టుబాటు అవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.600 పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వాల ముందు డిమాండ్ పెట్టినట్లు తెలిపారు. పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పిస్తామని ప్రభుత్వాలు చెప్పినా ఆచరణలో అమలు జరగటం లేదన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పుల ఫలితంగా గ్రామీణ పేదలకు పని దినాలు క్రమంగా తగ్గిపోతున్నట్లు తెలిపారు. పట్టణాలకు వలస పోయినా భవన నిర్మాణ పనులు కూడా తగినంతగా లేవన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం అధికారంలోకి రానున్న ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచి పేదలను ఆదుకోవాలన్నారు. అదే విధంగా ఉపాధి పనుల పరిశీలనకు ఏపీడీ వెంకటస్వామి, ఎపిఒ సుభాషిణి వచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం బృందం కూలీల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నిర్ణయించిన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని, రోజు వారీ వేతనం రూ.300 వచ్చేలా ప్రయత్నం చేస్తామని వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి టంగుటూరి రాము, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజస్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

హెచ్.ఎంపాడులో కూలీలతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

హనుమంతునిపాడు : ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నీలకంఠాపురం, వేంగపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు దుర్మార్గపు ఆలోచన చేస్తుందన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మంచినీళ్లు మజ్జిగ, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీల సంఘం నాయకులు కోడలి వెంకటేశ్వర్లు, ఆదెయ్య, సాంబశివ, ఏడుకొండలు, బాల చెన్నయ్య,రవీంద్ర,శ్రీను,చిన్న తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై దాణా పంపిణీ చేయాలి

గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు

ప్రజాశక్తి -వెలిగండ్ల

మూగ జీవాలకు తాగునీటి సమస్య పరిష్కరించి, సబ్సిడీపై దాణా పంపిణీ చేయాలని ఏపీ గొర్రెలు మేకల పెంపక దారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వెలిగండ్ల, రాళ్లపల్లి ,వెదుళ్ళ చెరువు, కమ్మపాడు, జాళ్లపాలెం, పందువ తదితర గ్రామాలలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం బృందం బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల పెంపకందారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో వందలాది కుటుంబాలవారు జీవాల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు లేక తీవ్ర ఎండల కారణంగా చెరువులు, కుంటలు ఎండిపోయినట్లు తెలిపారు. గొర్రెలకు తాగనీరుఎక్కడ అందుబాటులో లేదని తెలిపారు. మేత సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. మేత కోసం పశు పోషకులు కందుకూరు ప్రాంతానికి వలస పోతున్నట్లు తెలిపారు. అక్కడ కూడా వర్షాలు లేక మేత దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నీళ్ల మరోవైపు మేత లేక గొర్రెలు బక్క చిక్కి పోతున్నాయని కాపర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వలసల నివారణ కోసం సబ్సిడీపై దాణా పంపిణీ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటి తొట్లు కట్టించి మూగజీవాల దాహార్తిని తీర్చాలని కోరారు. ఈ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండె బాలకష్ణ, పశుపోషకులు పెరుగు వెంకటరావు , తిరుపాలు, కడెం లక్ష్మయ్య, అరవ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారులతో మాట్లాడుతున్న తోట తిరుపతిరావు

పూట గడవక.. పిల్లలను చదివించలేక..

- అప్పులు పుట్టక అవస్థలు
- ఓ తల్లి దీన గాథ ఇదీ..
- దాతల సాయం కోసం ఎదురు చూపు

ప్రజాశక్తి-పిసిపల్లి

కొడుకు చదువు కోసం అప్పులు పుట్టక, ఏమి చేయాలో పాలు పోక ఆతల్లి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. పిసిపల్లి ఆదర్శనగర్ కాలనీలో ఓ దళిత మహిళ పోకూరి రేణుకా దేవి దీనగాథ ఇది.

రేణుకాదేవి ఇద్దరు సంతానం. భర్త 9 సంవత్సరాల క్రితం చనిపోయాడు. దీంతో కుటుంబ భారమంతా ఆమెపై పడింది. కుమార్తె అర్చన డిగ్రీ చదువుతోంది. కుమారుడు దీనదయాళ్‌కు ట్రిపుల్ఐటి 2వ సంవత్సరం పూర్తయింది. రేణుకాదేవి కుటుంబం గతంలో చెన్నైలో ఉండేది. భర్త చనిపోవడంతో పిసిపల్లికి చేరింది. పిల్లలను ప్రభుత్వం పాఠశాలల్లో చదివించింది. దీనదయాళ్ తెలివైన విద్యార్థి ట్రిపుల్ఐటిలో సీటు వచ్చింది. ట్రిపుల్ఐటిలో సీటు రావడంతో తమ కష్టాలు నెరవేరతాయనుకున్న రేణుకాదేవికి కష్టాలు అధికమయ్యాయి. ఆమె ఎలాంటి ఆస్తులు, పాస్తులు లేవు. ట్రిపుల్ ఐటికి సంవత్సరానికి రూ.70వేలు ఫీజు నిర్ణయించి పేదలకు ప్రభుత్వమే చెల్లిస్తామని తెలిపింది. నేటికీ ఫీజులు చెల్లించలేదు. సంవత్సరానికి రూ.70వేలు ఫీజులు చెల్లించడం రేణుకా దేవి సాధ్యం కాని పని. ఆలస్యంగానైనా ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తుందన్న ధైర్యంతో అప్పు చేశారు. ప్రస్తుతం కొత్తగా అప్పు దొరకడం లేదు. రేణుకాదేవి వితంతు పింఛనే ఆధారం. ఓ స్కూల్ వద్ద చాక్లెట్, బిస్కెట్‌లో అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంది.ప్రస్తుతం స్కూళ్లకు సెలవులు కావడంతో ఆ వ్యాపారం కూడా లేదు. గత్యంతరం లేక ఉపాధి కోసం కాపురాన్ని చెన్నైకి మార్చింది. అక్కడ పనులు చేసుకుంటూ నెలకు రూ.10వేలు సంపాదిస్తుంది. అందులో రూ.5 వేలు ఇంటి అద్దెకే సరిపోతుంది. మిగిలిన రూ.5వేలు, పింఛను రూ.3000 తో కాపురాన్ని నెట్టుకొస్తుంది. పిల్లలకు చదువు కోసం డబ్బులు లేక అవస్థలు పడుతోంది. కుమారుడి మొదటి సంవత్సరం ఫీజు కోసం ఫైనాన్స్‌లో అప్పు చేసి రూ.45వేలు చెల్లించింది. మరో రూ.20వేల రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంది. రెండో సంవత్సరం ఫీజు రూ.70వేలు చెల్లించలేదు. 3వ సంవత్సరంలోనికి దీనదయాళ్ వచ్చాడు. గతంలో ఫైనాన్స్ ఇచ్చిన వారు రేణుకా ఆర్థిక పరిస్థితి చూసి మళ్లీ అప్పు ఇవ్వలేదు. చుట్టు ప్రక్కల వారు కూడా అప్పు ఇవ్వడం లేదు. దీంతో కుమారుడిని మధ్యలో చదువు మానిపించలేక, ఫీజులు చెల్లించలేక లోలోన కుమిలి పోతుంది. దాతల సాయం కోసం ఎదురు చూస్తోంది. దయగల దాతలు ఫోన్‌పే నంబర్ 8330961756 ద్వారా తమ వంతు సాయం అందించాలని రేణుకాదేవి వేడుకుటుంది.

రేణుకాదేవి

మాజీ సర్పంచి చిన్నమ్మ మృతి

ప్రజాశక్తి-కొండపి

టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డపాటి యలమంద నాయుడుకు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి, మాజీ సర్పంచి బొడ్డపాటి చిన్నమ్మ(91) అనారోగ్యంతో బుధవారం మధ్యాహ్నం మృతిచెందారు. మండల పరిధిలోని నేతివారిపాలెం గ్రామానికి చెందిన బొడ్డపాటి చిన్నమ్మ 2001లో టిడిపి తరఫున సర్పంచిగా గెలిచారు. ఆమె గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు చిన్నమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిన్నమ్మ (ఫైల్)

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-కొండపి

ఆటల ఆడటం ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు తెలిపారు. కొండపి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు తాడులాగుట , కథలు చెప్పడం, పాటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయంలో ప్రతి రోజు రకరకాల ఆటలు, పాటలు, క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని ఉప్పుగుండూరు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం , ఆటల పోటీలు నిర్వహించారు. నవ్వులతో కూడిన మ్యాజిక్‌తో చిన్నారులను ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త సామ్యూల్, గ్రంథపాలకుడు ప్రసాదు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నృశింహ జయంతి

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విఖానస సుధర్మ సేవాసమితి ఆధ్వర్యంలో నృశింహ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. అందులో భాగంగా టిటిడి దేవస్థానం వేదపండితులు పరాంకుశం కృష్ణసాయి భట్టాచార్య పర్యవేక్షణలో సహస్రాధిక వివిధ స్తోత్ర పారాయణ మహాయజ్ఞం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సుప్రభాతసేవ, విష్వక్సేనపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షా కంకణపూజ, రక్షాకంకణ ధారణ, దీక్షాస్వీకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు,పెరల్ గ్రానైట్ అధినేత చలువాది నాగరాజు, సుదర్శన గ్రానైట్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం, నూనె వంశీకృష్ణ, నూనె అనుదీప్, నూనె హేమసుందరరావు, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరినారాయణ, గ్రానైట్ ప్రముఖులు శిద్దా నాగేశ్వరరావు, పరాంకుశం శ్రీనివాసమూర్తిపాల్గొన్నారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కె.ఉప్పలపాడు గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రాలు, నంబరు పేట్టు లేని 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొండపి సర్కిల్ సిఐ వై.పాండు రంగారావు మాట్లాడుతూ వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, ఘర్షణలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల లెక్కింపు ముందు, తర్వాత శాంతి భద్రతలకు విఘాతం కలిగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎస్ఐ కృష్ణపాజి, పొన్నలూరు ఎస్ఐ రాజేష్, మర్రిపూడి ఎస్ఐ శివబసవరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పైకి గాంభీర్యం.. లోలోన భయం

గెలుపుపై ఎవరి అంచనాలు వారివే..

ప్రజాశక్తి-పుల్లలచెరువు

సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత అభ్యర్థులకు గుబులు పట్టుకుంది. ఓట్ల లెక్కింపునకు గడువు ఉండడంతో టిడిపి కూటమి, వైసిపి నేతలు ఎవరి అంచనాల్లో వారు ఉన్నారు. ఇరు పార్టీల నేతలు గెలుపు మాదంటే మాది అంటూ పైకి గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోలో మాత్రం వారిలో భయం వెంటాడుతోంది. పైకి మాత్రం కనీసం 5 నుంచి 10 వేల మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతర్గతంగా మాత్రం కనీసం 5 వేలలోపు అయినా గెలవలేక పోతామా అనుకుంటూ లెక్కలు వేస్తున్నారు.

ఎవరి లెక్కలు వారివే..

పోలింగ్‌కు ముందు ప్రచారం, అందరినీ సమన్వయం చేసుకోవడంలో ఊపిరి సలపకుండా గడిపారు. తర్వాత వార్డుల వారీగా, పంచాయతీల వారీగా ఆయా బూత్‌లలో



ఎంత పోలింగ్ శాతం అయింది, ఎన్ని ఓట్లు వస్తాయని లెక్కలు వేసుకుంటున్నారు. బరిలో నిలిచిన నేతలే కాదు వారి అనుచర గణం కూడా ఎక్కడ పిచ్చాపాటి కబుర్లు ప్రారంభించినా ఎవరు గెలుస్తారనే మాటలతో ప్రారంభమై ఎంత మెజార్టీ అని చర్చలు జరుపుకొంటున్నారు.

పెరిగిన పోలింగ్ అనుకూలమేనా..

నియోజకవర్గంలో 2019కి మించి 2024లో అదనంగా పోలింగ్ నమోదయింది. 2019లో 87.23 శాతం పోలింగ్ నమోదు కాగా తాజాగా 2024లో 89.40 శాతం ఓట్లు పోలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతోనే భారీగా పోలింగ్ జరిగిందని గెలుపుపై టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ధీమా పెంచుకుంటున్నారు. మునుపెన్నడూ లేని విధంగా యువత, ఉద్యోగులు, మహిళలు, ఉద్యోగులు కూటమికి ఓటు వేశారని చెబుతున్నారు. వైసిపి వర్గాలు ఓవైపు వ్యతిరేక ఓట్లు అంటూనే మరోవైపు ప్రభుత్వ సానుకూలత అంటూ చెప్పుకొస్తున్నారు. కాగా ప్రభుత్వం చేసిన మంచి పనులే తమను గెలిపిస్తాయని వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అంటున్నారు. ఇరు పార్టీల నేతలు, శ్రేణులు విజయంపై ఓ పట్టాన అంచనాకు రాలేకపోతున్నారు. ఈ ఉత్కంఠ తొలగిపోవాలంటే జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

వేసవి శిక్షణా శిబిరంలో కథలు చదువుతున్న పిల్లలు

వేసవి శిక్షణా శిబిరంలో 'చమత్కారం'

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో చమత్కారం గురించి అర్చకులు శివ రామకృష్ణ పిల్లలకు వివరించారు. శిక్షణలో భాగంగా 8వ రోజు పిల్లల చేత కథలు చెప్పించడం, కథలు చదివించడం చేశారు. అనంతరం చదరంగం, స్కిప్పింగ్, క్యారమ్స్, ల్యా డో స్నేక్ ఆటలను ఆడించారు. ఈ శిబిరంలో 21 మంది పిల్లలు పాల్గొనగా వారికి బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు కే సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఆటలాడుతున్న విద్యార్థులు

ఆటపాటలతో కూడిన విద్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ ఆధ్వర్యంలో బుధవారం ఆటపాటలతో కూడిన విద్యను అందజేశారు. హ్యాండ్ రైటింగ్‌పై శిక్షణ, కథలు చదవడం, చిత్రలేఖనం, మెడిటేషన్, తెలుగు పద్యాలాపనపై తరగతులు నిర్వహించారు. జాతీయ నాయకుల జీవిత చరిత్రలు వివరించారు. క్విజ్ పోటీలు నిర్వహించారు. గణితంలో శిక్షణ ఇచ్చారు. కుర్చీలాటతో పాటు పలురకాల ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో కథల పోటీలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వేసవి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దదోర్నాల శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు కథలు చదివించడం, వారి చేత కథలు చెప్పించడం, యోగా, డాన్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. యోగా మాస్టారు పిల్లలకు యోగా ఎలా చేయాలో నేర్పించారు. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఆట పాటల సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 9 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సమ్మర్ క్యాంపు 3వ రోజు బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించారు. ప్రతి సంవత్సరం పిల్లలకు సమ్మర్ క్యాంపును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. విద్యార్థులతో క్యారమ్స్ ఆటలు ఆడించారు. 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్యాంపును ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి పర్యవేక్షించారు.

27 వాహనాలు సీజ్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సీజ్ చేసిన వాహనాలతో పోలీస్ సిబ్బంది

జిల్లా ఎస్పీ గరుడు సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్‌లో భాగంగా బుధవారం సంతనూతలపాడు వడ్డెర పాలెం వద్ద జరిగిన తనిఖీలలో సరైన పత్రాలు లేని 27 వాహనాలను సీజ్ చేసినట్లు సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం దేవకుమార్ తెలిపారు. ఆ వాహనాలకు నెంబర్లు, డాక్యుమెంట్ లేని కారణంగా దాడిచేసి వాటిని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. జూన్ 4న కౌంటింగ్ పురస్కరించుకొని ఎటువంటి ర్యాలీలు, ప్రదర్శనలకు అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో నడుచుకోవాలన్నారు. ఒంగోలు సిఐ టీఎస్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సంతనూతలపాడు, మద్దిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్లు దేవకుమార్, మహేష్, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు, మద్దిపాడు మండలాల పోలీస్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

గుడిమెట్టలో పోలీస్ కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-రాచర్ల

పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలతో పోలీసులు

రాచర్ల మండలం గుడిమెట్ట గ్రామంలో బుధవారం గిద్దలూరు రూరల్ సీఐ దాసరి ప్రసాద్, రాచర్ల ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 13 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అల్లర్లకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని సీఐ దాసరి ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అల్లర్లు చేసేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు ముందస్తుగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు సిఐ దాసరి ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో కొమరోలు ఎస్ఐ మధుసూదన్ రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'రాష్ట్రంలో టిడిపి కూటమిదే విజయం'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు

రాష్ట్రంలో టిడిపి కూటమిదే విజయం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. బుధవారం యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాల యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఐదు మండలాల్లో జరిగిన పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసీపీ కంచుకోటను బద్దలు చేసి యర్రగొండపాలెంలో టిడిడి జెండాను ఖచ్చితంగా ఎగురవేస్తామని అన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు టిడిపికి ఓటు వేశారని తెలిపారు. పోలింగ్ శాతం పెరగడమే దీనికి కారణమని అన్నారు. ఐదు మండలాల్లోని నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడినా ఘర్షణలు పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు శనగా నారాయణరెడ్డి, కామేల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, బోడా చెన్న వీరయ్య, మస్తాన్‌వలి, వెంకట్రావు గౌడ్, ఆదిరెడ్డి, కిశోర్, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో ఇంటర్ మీడియట్ ప్రారంభం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ప్రభుత్వ ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు ఎంఈఓ డి వెంకారెడ్డి, హైస్కూల్ హెచ్‌ఎం పి రామారావు తెలిపారు. ఎంపీసీ, బైపిసి, సిఇసి కోర్సులలో విద్యార్థుల డిమాండ్ ఆధారంగా ఏవైనా రెండు కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. కో ఎడ్యుకేషన్ విధానంలో ఈ కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క సెక్షన్‌లో 40 మంది విద్యార్థులను చేర్చుకుంటామని తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లోనూ, ఓపెన్ స్కూల్స్ పరీక్షల్లోనూ ఉత్తీర్ణులైన విద్యార్థులు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అన్ని మౌలిక వసతులతో, అర్హులైన ఉపాధ్యాయులచే ఉచితంగా విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. కనుక ఆసక్తి ఉన్న విద్యార్థులు వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి సీటు రిజర్వ్ చేసుకోవాలని కోరారు.

ఆవులతో అవస్థలు..

నిత్యం ట్రాఫిక్ అంతరాయం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో రహదారులు చాలా వరకు ఆక్రమణలకు గురయ్యాయి. పైగా ట్రాఫిక్ రద్దీ పెరిగింది. దీంతో పాటు ఆవుల సంచారం కూడా అధికమే. రహదారులపై ఆవుల సంచారంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీంతో జనం అవస్థలకు గురవుతున్నారు. ఆవుల సంచారాన్ని అధికారులు నియంత్రించలేకపోవడంపై విమర్శలు వినవస్తున్నాయి.

మార్కాపురం మున్సిపాలిటీలో ప్రధాన రహదారులన్నీ నిత్యం రద్దీగా ఉంటాయి. వాహనాలూ అధికమే. వ్యాపారాలన్నీ రహదారులపై కొనసాగుతున్నాయి. ఎవరినీ ఏమీ అనలేని పరిస్థితి ఏర్పడింది. పెరిగిన వాహనాల రాకపోకలతో రహదారులన్నీ జామ్

రహదారిపై ఆవుల సంచారం

అవుతున్నాయి. ఇటీవల కాలంలో ఆవుల సంచామూ పెరిగింది. రహదారిపై అడ్డంగా నిలబడటంతో ట్రాఫిక్ కూడా ఆగిపోవాల్సి వస్తోంది. మున్సిపాలిటీ అధికారులు దీనిపై స్పందించడం లేదు. కొన్ని సందర్భాల్లో ఆవులతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కౌన్సిల్ సమావేశంలోనూ పలుమార్లు కౌన్సిలర్లు ఆవులతో జరిగే నష్టం, ఇబ్బందులను లేవనెత్తినా గోశాల కడుతున్నామని, అక్కడకు ఆవులన్నీ చేర్చుతామని చెప్పడమే కానీ ఆచరణలో చేయలేకపోతున్నారు.

ఆవుల యజమానులకు నోటీసులు ఇచ్చి.. కనీసం హెచ్చరించినా కొంత సమస్య తగ్గేది. కానీ ఆ పని కూడా ఇక్కడి అధికారులు చేయకపోవడంతో ఆవుల సమస్య జఠిలంగా మారుతోంది. రహదారులపైకి వదిలే ఆవులను ఇతర ప్రాంతాలకు తరలిస్తామని హెచ్చరికలు జారీ చేస్తే ఏ ఒక్క ఆవు కూడా రహదారిపైకి రాదని కొందరి వాదన. ఆ దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది ప్రజల విజ్ఞప్తి.

మజ్జిగ పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయిని యనమండ్ర వరలక్ష్మి సౌజన్యంతో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేసిన దాత వరలక్ష్మిని ఆర్టీసీ డిపో మేనేజర్ బెల్లం రామ్మోహనరావు, రోటరీ ప్రతినిధులు వరలక్ష్మిని అభినందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ షేక్ మహబూబి, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, ఎజి ఎలక్ట్ ఫేక్, మొహమ్మద్ రఫీ, సెక్రటరీ చప్పిడి వీరయ్య, రోటరీ పూర్వ అధ్యక్షులు ఉబ్బా దేవపాలన, మలాది శ్రీనివాసరావు, బాచిన పూర్ణ చంద్రరావు, మలాది శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎపిఇఎపి సెట్ పరీక్షకు 487 మంది హాజరు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ కాలేజీలో ఎపిఇఎపి సెట్ పరీక్షకు బుధవారం 487మంది హాజరైనట్లు కళాశాల సెక్రటరీ వనమ రామకృష్ణరావు, కరస్పాండెట్ శ్రీమంతుల లక్షణరావు తెలిపారు. ఈనె 16నుండి 23వ వరకు రెండడు షిఫ్టులలో పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. ఎపి ఉన్నత విద్యా శాఖా మండలి ఆధ్వర్యంలో కాకినాడ జెఎన్‌టియు పర్యవేక్షణలో పరీక్షలు కళాశాల టిసిఎస్ ఐయాన్ సెంటర్లో జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్‌బాబు తెలిపారు. బుధవారం ఉదయం 250మందికి 241 మంది, సాయంత్రం 249మందికి 246మంది మొత్తము 499మందికి 487మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు.

బహుమతులు ఇస్తున్న గ్రంథ పాలకుడు సుగుణరావు

గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థినీ, విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని గ్రంథ పాల కులు సుగుణరావు కోరారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. క్విజ్, డ్రాయింగ్ పోటీలు 7వ రోజు బుధవారం నిర్వహిం చారు. ఫ్యాకల్టీగా సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వీర్రాజు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు బోధించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శిబిరంలో 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని స్థానిక శాఖా గ్రంథాలయ అధికారి ఎన్ విజయలక్ష్మి అన్నారు. వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు సైన్స్ క్లాసులు బుధవారం నిర్వహించారు. విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఎన్నో గొప్ప విషయాలను తెలుసుకునేందు కు, నేర్చుకునేందుకు పుస్తక పఠనంకై గ్రంథాలయాలు ఎంతో దోహద పడుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివినప్పుడే విజ్ఞానం పెంపొందుతుందని పేర్కొన్నారు. గ్రంథాలయ కమిటీ మెంబర్స్ కొల్లిపర శ్రీనివాసరావు, షేక్ తాజుద్దీన్, వికాస్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట విత్తనాలు

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎఒ విశ్వనాథం

ప్రజాశక్తి - వేటపాలెం

నేల సారం పెంచుకోవడానికీ పచ్చిరొట్ట విత్తనాలు సాగు చేయడం ఎంతో ఉపయోగంగా వుంటుందని ఎఒ ఐ కాశీ విశ్వనాథం తెలిపారు. మండలంలోని చల్లారెడ్డి పాలెం-2 రైతు భరోసా కేంద్రంలో పచ్చి రొట్ట విత్తనాలు బుధవారం పంపిణీ చేశారు. రైతులకు 50శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మండలానికి జీలుగ-27 క్వింటళ్లు, పిల్లి పెసర-20 క్వింటళ్లు, జనుము-9 క్వింటళ్లు కేటాయించినట్లు తెలిపారు. ఆర్‌బికెలో జీలుగ 3.5 క్వింటాళ్లు, పిల్లిపెసర 5క్వింటాళ్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొల్లూరు : స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో మట్టి నమూనాల సేకరణ అవగాహన, పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బాపట్ల వ్యవసాయ శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఆర్ విజయ బాబు పచ్చి రొట్ట ఎరువుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఒ ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనుము, పిల్లి పెసర విత్తనాలు మండలంలోని అన్ని ఆర్‌బికెల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌బికె వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పర్చూరు : రైతులకు అవసరమైన పచ్చి రొట్టె ఎరువులు సబ్సిడీపై ఇచ్చేందుకు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నట్లు ఎఒ ఎస్ రామ్మోహనరెడ్డి తెలిపారు. పచ్చి రొట్ట ఎరువుల వాడకం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. తద్వారా నాణ్యమైన దిగుబడులు పొందేందుకు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. 50శాతం సబ్సిడీపై అందించే విధంగా భరోసా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పచ్చి రొట్ట ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు

27నుంచి తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సామాజిక బాధ్యతను పెంపొందించాలనే లక్ష్యంతో గత 13ఏళ్లుగా కళను ఆయుధంగా చేసుకొని సామాజిక ఇతివృత్తాలను ప్రజలకు చేరువ చేస్తూ కళా రంగాల ద్వారా సామాజిక మార్పు కోసం శ్రీకారం స్వచ్ఛంద సంస్థ, సామాజిక అభివృద్ధి, ప్రపంచ శాంతి కోసం రోటరీ క్లబ్ కృషి చేస్తున్నట్లు శ్రీకారం రోటరీ కళా పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, జాష్టి అనురాధ, జాష్టి మోహనరావు తెలిపారు. స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో విలేకరులతో బుధవారం మాట్లాడారు. ఈనెల 27 నుంచి 29 వరకు మార్టూరులోని నాగరాజు పల్లి సెంటర్ సమీపంలోని మద్ది సత్యనారాయణ కంపెనీ ఆవరణలో శ్రీకారం రోటరీ కళా పరిషత్ ఆధ్వర్యంలో 14వ రాష్ట్రస్థాయి నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27న నాటిక పోటీలను రోటరీ 3150 జిల్లా గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. పోటీల అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను సన్మానించనున్నట్లు తెలిపారు. సామాజిక ఇతి వృత్తాలతో మూడు రోజులు పాటు జరగనున్న నాటిక పోటీలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, రావి అంకమ్మ చౌదరి, ఈశ్వర ప్రసాద్, ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

నాటికల పోటీలు వివరాలు ప్రకటిస్తున్న నిర్వాహకులు

27న ప్రదర్శించు నాటికలు ఇవే

విజయవాడ శ్రీ అమృతలహరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో అమృతలహరి దర్శకత్వంలో శ్రీ తాళాబత్తుల రచించిన 'నాన్న నేనొచ్చేస్తా..' విశాఖపట్నం తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో చలసాని కృష్ణ ప్రసాద్ దర్శకత్వంలో పిటి మాధవ రచించిన 'నిశ్శబ్దమా.. నీ ఖరీదు ఎంత..' వీరన్నపాలెం కళానికేతన్ సమర్పణలో సిహెచ్ సాయిబాబు దర్శకత్వంలో శ్రీ శివన్నారాయణ రచించిన 'రాజుగారి గోచి' నాటికలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

బాలికల వాలీబాల్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలికల వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం మండలంలోని బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం బంగారు కొండ బుధవారం ప్రారంభించారు. ఉమ్మడి ప్రకాశం వాలీబాల్ అసోసియే షన్ ఆధ్వర్యంలో మూడు వారాల పాటు శిక్షణ జరుగు తుందని కో ఆర్డినేటర్ పిడి ఎం వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ శిక్షణ శిబిరానికి జిల్లా నుండి ప్రతిభ గల 30 మంది బాలికలను ఎంపిక చేసినట్లు తెలిపారు. శిక్షణ ఉపయోగించుకొని క్రీడల్లో మంచి ప్రావీణ్యత సాధించాలని కోరారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హెచ్‌ఆర్ కోచ్ కెవి రమణ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ ద్వారా బాలికలను వాలీబాల్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో మెళుకువలు నేర్చుకుని అభివృద్ధి చెందాలని కోరారు. శిక్షణ నిర్వహణలో గ్రామస్థుల సహకారం అభినందనీ యమని అన్నారు. వాలీబాల్ అసోసి యేషన్ ట్రెజరర్ నరసింహారావు, గ్రామ ఉపసర్పంచ్ గాదె బ్రహ్మారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఈమని శ్రీరాములురెడ్డి, గ్రామపెద్దలు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, ఈమని బలరామిరెడ్డి, బుల్లిరెడ్డి, రాఘవరెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు సోడా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బూదవాడలో వాలీబాల్ శిక్షణ ప్రారంభిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పోలూరు గ్రామానికి చెందిన తాళ్ళూరి వినోద్ (36) ప్రమాదం వశాత్తు ద్విచక్ర వాహనంపై పడటంతో తల వెనుక బలమైన గాయమై మృతి చెందినట్లు ఎస్ఐ జివి చౌదరి తెలిపారు. యద్దనపూడి వైపు నుండి పోలూరు వేళ్ళుచుండగా ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. మృతుడు దర్శి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టు మారటం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బైకుపై వెళ్లేటప్పుడు హెలిమెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ సూచించారు. ప్రమాద స్థలంలో రోడ్డు అధ్వన్న స్థితిని పరిశీలించిన ఎస్ఐ టిప్పర్లతో ఎర్రి మట్టి తెప్పించి తన సిబ్బందితో గుంటలను తాత్కాలికంగా పూడ్పించారు. రోడ్లకు సంబందించిన అధికారులు పట్టించుకోక పోయినా ఎస్ఐ రోడ్డును బాగు చేయిండం పట్ల ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అరవింద రాయ్

విజయవంతంగా కార్నియా మార్పిడి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గూడవల్లి గ్రామంలోని ఎల్‌వి ప్రసాద్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ కొమ్మారెడ్డి రాజా రామ మోహనరావు కంటి ఆసుపత్రి నందు కార్నియా ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు నేత్ర వైద్యులు డాక్టర్ అరవిందరాయ్ తెలిపారు. వైద్యశాల ఆవరణలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే నిర్వహించే ఈ చికిత్సను తొలిసారిగా గ్రామీణ ప్రాంతమైన చెరుకుపల్లి మండలం గూడవల్లి గ్రామంలో నిర్వహించినట్లు తెలిపారు. తనతోపాటు డాక్టర్ శ్రేయా చంద్ర, డాక్టర్ బన్సీ సింఘాల బృందం నేతృత్వంలో శస్త్ర చికిత్స చేసినట్లు తెలిపారు. ఇక నుండి నల్లగుడ్డు కార్నియా సమస్యల పరిష్కారానికి అవసరమైన చికిత్సలు తమ ఆసుపత్రి నందు నిర్వహించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది వీరవల్లి వాసు బాబు, ఎన్ పిచ్చిరెడ్డి, ఎం రవిచంద్ర, వై వెంకట్, ఎన్ రంజిత్ పాల్గొన్నారు.

జనన మరణాల నమోదుపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

జనన, మరణాల నమోదుకు కొత్త మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని కమీషనరు కె చక్రవర్తి సూచించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి 2023 అక్టోబరు 1 నుండి అమల్లోకి వచ్చిన కొత్త విధానం వచ్చిందని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ హనుమాన్‌తో పాటుగా హెల్త్ అసిస్టెంట్లు, ప్రైవేట్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్‌తో మాట్లాడుతున్న కమిషనర్

ఈసీ నింబంధనలకు లోబడే తిరునాళ్ల

ప్రజాశక్తి - ఇంకొల్లు

పావులూరు పొలిమేర ఆంజనేయస్వామి తిరునాళ్ల రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి విద్యుత్ ప్రభలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.

జిల్లాకు 1185 పార్లమెంట్ సర్వీస్ ఓట్లు

పరిశీలించిన రాజకీయ పార్టీల ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇతర జిల్లాలో పనిచేస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన సర్వీస్ ఓటర్ల 1185 పోస్టల్ బ్యాలెట్స్ ఒంగోలు చేరాయి. ఒంగోలు కలెక్టరేట్ జిల్లా పోస్టల్ ఓటింగ్ పార్లమెంట్ ప్రత్యేక అధికారి ఝాన్సీలక్ష్మి ఛాంబర్‌లో బుధవారం ఒంగోలు పార్లమెంట్‌కు సంబంధించిన 84 సర్వీస్ ఓట్లు రిజిస్టర్ పోస్టు ద్వారా వచ్చిన వాటినిరాజకీయ పార్టీ ప్రతినిధులకు చూపించాచరు. పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి బాక్సులలో వేశారు. మొత్తం 6693 ఓట్లకు గాను బుధవారం కి 1185 ఓట్లు వచ్చాయి, ఒంగోలు అసెంబ్లీ మొత్తం సర్వీస్ ఓట్లు 143గాను ఒంగోలు ఆర్డీవో కార్యాలయానికి 3 ఓట్లు మాత్రమే వచ్చాయి,ఈ ప్రక్రియ జూన్ 4 తేది ఉదయం 8 వరకు రోజు వారీగా వచ్చిన సర్వీస్ ఓట్లను భద్రపారుస్తారు. ఒంగోలు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 4161 గాను మే 4 నుండి 9 వ తేది వరకు జరిగిన పోలింగ్ లో 4090 ఓట్లు పోలు అయ్యాయి. ఇతర జిల్లాల లో ఒంగోలు నియోజకవర్గానికి సంబందించిన పోలైన 681 ఓట్లు ఒంగోలుకు చేరాయి. ఒంగోలు సంబందించిన ఓట్లు ను ఒంగోలు ఆర్డీవో ఆఫీస్ స్ట్రాంగ్ రూంలో భద్రపరచారు. కార్యక్రమంలో వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ ప్రతినిధి ఎస్‌కె రసూల్, బిజెపి ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్, రమణారెడ్డి , సూర్య, పాల్గొన్నారు.

గర్భిణుల వివరాలు పోర్టర్‌లో అప్‌లోడ్ చేయాలి

వైద్యాధికారులకు డిఎంహెచ్ఒ డాక్టర్ డి.సురేష్ కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో గర్భిణీల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని వైద్యాధికారులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక డిఎం,హెచ్ఒ ఛాంబర్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులతో డిఎం,హెచ్ఒ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్‌సిహెచ్ ఛైల్డ్ హెల్త్, ఇమ్యునైజేషన్, టిబి, లెప్రసీ, ముఖ చిత్ర హాజరు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు కేటాయించిన లక్ష్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా డిఎం,హెచ్ఒ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త ప్రతి గర్భిణీలను సకాలంలో రిజిస్టర్ చేసి వారి వివరాలను ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రసవం, ప్రసవానంతరం సేవలను విధిగా అందించి వివరాలను వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి గర్భిణీకి ఎంసిపి కార్డ్ ను అందచేసి అన్ని వివరాలను నమోదు చేసి సంబంధిత వైద్య అధికారి ధృవీకరించాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఎంఒ డాక్టర్ వాణిశ్రీ, డిపిహెచ్ఎన్ఒ సుగుణమ్మ, డిపిఒ సుబ్బలక్ష్మి, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంసిహెచ్ నుంచి చెత్త తరలింపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాతా శిశు వైద్యశాలలో చెత్తను శుభ్రం చేయిస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య

ప్రజాశక్తి కథనానికి స్పందన

ఒంగోలులోని మాతా శిశు వైద్య శాలలో పేరుకుపోయిన చెత్తను నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది బుధవారం తరలించారు. ఆసుపత్రిలో వ్యర్థాలు పేరుకు పోవడం, వాటిని అక్కడ నుంచి తరలించడంలో నగర పాలక సంస్థ సిబ్బంది నిర్లక్ష్యం పై బుధవారం ప్రజాశక్తి జిల్లా ఎడిషన్‌లో 'చెత్త తీసేది వారానికి ఒకసారే..' అనే శీర్షికన కథనం ప్రచురిత మైంది. ఈ కథనానికి నగరపాలక సంస్థ శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్య స్పందిం చారు. బుధవారం మాతా శిశువైద్యశాలను సందర్శించారు. సిబ్బందితో అక్కడి చెత్త ను తరలించారు. ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మాతా శిశు వైద్యశాలలో రోజు విడిచి రోజు చెత్తను తర లిస్తామని, అవసరమైతే రోజూ తరలించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

'సఖి'లో బాధిత బాలికకు పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాలికను పరామర్శిస్తున్న పద్మావతి

ఒంగోలు రిమ్స్‌లో సఖి సెంటర్‌లో ఆశ్రయం పొందుతున్న బాధిత బాలికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి బుధవారం పరామర్శించారు. అనంతరం సఖి సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎపిఎస్‌సిపిసిఆర్ సభ్యులు బి.పద్మావతి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ కె.మాధురి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీలత, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.జ్యోతి సుప్రియ, జిజిహెచ్ సూపరింటెండెంట్ దుర్గాభవాని, డిఎంహెచ్ఒ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

త్వరలో ఒంగోలు నగరంలో ఉన్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు పిల్లలకు ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్డ్) ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాలు ఇవ్వనున్నట్లు అసోసియేషన్ వెల్లడించింది. వివరాలకు సెల్ నంబర్లు: 9182095153, 9000451933లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

పకడ్బందీగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

చీఫ్ సూపరింటెండెంట్లకు ఆర్ఐఒ దిశానిర్దేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 24 నుంచి జరగనున్న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఒ) ఎ.సైమన్ విక్టర్ చీఫ్ సూపరింటెండెంట్లకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక ఏకెవికె జూనియర్ కళాశాలలో ఈనెల 24 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, అదనపు సిఎస్‌లు, కస్టోడియన్లు, స్క్వాడ్ అధికారులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ ఎ.సైమన్ విక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణకు ముఖ్య అతిథిగా డిఐఇఒ ఐ.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ శిక్షణలో వారిద్దరూ పలు సూచనలు, మార్గదర్శకాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐఒ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 43 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం, 28 పరీక్షా కేంద్రాల్లో ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటలు వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు రెండో సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. ఆయా పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లు, అదనపు చీఫ్ సూపరింటెండెంట్లుగా నియమించిన ప్రిన్సిపల్స్, లెక్చరర్లు పరీక్షలను కట్టుదిట్టంగా, బోర్డు నిబంధనావళి ప్రకారం జరపాలని సూచించారు. గతంలో ఉన్న డిపార్ట్‌మెంటల్ అధికారుల స్థానంలోనే ప్రస్తుతం ఆయా కళాశాలలో సీనియర్ లెక్చరర్ అదనపు సిఎస్‌గా వ్యవహరిస్తాయన్నారు. ప్రైవేట్ కళాశాలల్లోని కేంద్రాల్లో అక్కడ ప్రిన్సిపల్ అదనపు సిఎస్‌గా ఉంటారన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రశ్నా పత్రాల పంపిణీ, పరీక్షల నిర్వహణ, ఆన్సర్ బండిళ్ళ డిపాజిట్ ప్రక్రియల్లో ఏమాత్రం తేడాలు వచ్చినా సంబంధిత బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 15,291 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 7075 మంది మొత్తం 22,366 మంది హాజరవుతున్నారని ఆర్ఐఒ తెలియజేశారు.

ఇంటర్ మూల్యాంకన విధానంలో సంస్కరణలు

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం విధానంలో డిజిటల్ ఆనెక్ట్ విధానం ప్రవేశ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో ఆరు ప్రాంతీయ రిసెప్షన్, స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అందులో ఒంగోలు నగరంలోని ఏకెవికె జూనియర్ కళాశాలను ఒక సెంటర్‌గా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ప్రకాశం, బాపట్ల, పల్నాడు, నెల్లూరు జిల్లాలకు ఆర్ఆర్ఎస్‌సి సెంటర్‌గా పనిచేస్తోంది. పరీక్షా కేంద్రాల నుంచి వచ్చిన ఆన్సర్ షీట్లను ఆర్ఆర్ఎస్‌సి (రీజనల్ రిసెప్షన్ అండ్ స్కానింగ్ సెంటర్) నియమించబడిన అధికారులు స్కానింగ్ చేసి బోర్డు నియమించిన ఎగ్జామినర్ల లాగిన్లకు అప్‌లోడ్ చేసి వాల్యూయేషన్ ప్రక్రియ చేపట్టబడుతోంది. కొత్త మూల్యాంకన విధానంపై బుధవారం ఏకెవికె జూనియన్ కళాశాలలో సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించి.. అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఐఇఒ శ్రీనివాసరావు, డిఇసి సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించిన కలెక్టర్

- గుర్తింపు కార్డు లేకుండా అనుమతించొద్దు
- అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ఈవిఎంలు భద్ర పరచిన స్ట్రాంగ్ రూమ్స్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ బుధ వారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్స్‌కు వేసిన సీలును, భద్రత, సిసి టివిల నిఘాను పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ మొత్తం ప్రాంగణాన్ని సిసి టివి పర్యవేక్షణలో ఉంచామన్నారు. గుర్తింపు కార్డు లేకుండా ఎవ రినీ లోపలికి అనుమతించవద్దని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఓట్ల లెక్కింపునకు అవసరమైన కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దిష్ట గడువులోగా ఈ పనులు పూర్తయ్యేలా అవసరమైతే కూలీలను పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఒంగోలు అసెంబ్లీ రిటర్నింగ్ ఆఫీసర్ జివి సుబ్బారెడ్డి ఉన్నారు.

'ఎన్నికల' నేరాలపై ఉక్కుపాదం

- వరుసగా నేరాల్లో పాల్గొంటే రౌడీషీట్‌లు
- పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేస్తే జిల్లా బహిష్కరణ
- ఎన్నికల్లో ఘర్షణలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్‌లు
- చీరాల నియోజకవర్గంపై పోలీసుల డేగ కన్ను

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఎన్నికల పోలింగ్ రోజున, అనంతరం పలు నియోజకవర్గాల్లో ఘర్షణలు చోటు చేసుకోవడం,చీరాలలో దాడులు జరిపేందుకు ఒక పార్టి నేత సన్నద్ధం అయినట్లు తేలడం లాంటి ఘటనల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు రోజున, తదనంతరం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం తగిన ముందస్తు చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లాలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా సమస్యాత్నకంగా ఉన్న పోలీస్‌స్టేషన్లు, సదరు గ్రామాలను ఎస్పీ సందర్శించి తగిన ఆదేశాలిస్తున్నారు.వరుసగా నేరాల్లో పాల్గొంటే రౌడిషీట్ లు తెరుస్తామని,పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేసి ఘర్షణల్లో పాల్గొంటే జిల్లా బహిష్కరణకు నిర్ణయం తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.చీరాల నియోజకవర్గంలో

కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఓట్ల లెక్కింపు అనంతరం ఘర్షణలు జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు చీరాల నియోజకవర్గంపై డేగ కన్ను పెట్టారు. ఈ మేరకు జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహిస్తున్నారు.ఇప్పటి వరకు చీరాల పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లు, వేటపాలెం, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్, అద్దంకి పోలీస్ స్టేషన్ ల పరిధిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గవినివారిపాలెం, రామాపురం, చీరాల పట్టణం లోని శృంగారపేట, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెస్ట్ పిన్నిబోయినవారిపాలెం, వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కఠారువారిపాలెం,జబ్బర్ కాలనీ, అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని కలవకూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.చీరాల ప్రాంతంలో ఉన్న రీసార్టులు, లాడ్జిలలో తనిఖీలు చేశారు. ఎవరైనా పాత నేరస్తులు, రౌడీషీటర్స్ ఇతర ప్రాంతాల నుండి వచ్చి నివాసముంటున్నారా, హింసాత్మక ఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నవారు ఎవరైనా వచ్చి ఉంటున్నారా, పెట్రోల్, డీజిల్, కర్రలు, రాళ్ళు లాంటివి, ఇతరులకు హాని కలిగించడానికి ఉపయోగించే ఇతర ఆయుధాల గురించి విస్తతంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పటికే ఘర్షణలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి, అరెస్టులు చేశారు. ఘర్షణలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ పికెట్ లు పెట్టారు. జూన్ 4 వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక పోలీసు బలగాలతో కార్డన్ అండ్ సెర్చ్ ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు తరచూ వివాదాలకు పాల్పడే వారి పై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. ఎవరైనా పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెట్టి ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రౌడీషీట్‌లు ఓపెన్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. గతంలో బైండోవర్ చెయ్యబడిన వ్యక్తులు ఏవైనా అవాంఛనీయ ఘటనలలో పాల్గొంటే, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు నిందితులకు జరిమానా విధించడం జరుగుతుందని,పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేస్తే జిల్లా బహిష్కరణ కు కూడా వెనుకాడేది లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరిస్తున్నారు. జిల్లాలో ఎవరైనా గొడవలకు, ఘర్షణలకు పాల్పడే అవకాశం ఉన్నా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉంటుందని తెలిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు గాని లేదా డయల్ 100, 112 లకు గాని కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.